


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 369 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ ఆదివారం ఆగస్టు 10 2025

# ఇది దేవుడు సృష్టించిన అద్భుతం... మళ్లీ జన్మంటూ ఉంటే ఇక్కడే పుడతా



**-ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడేరులో సీఎం చంద్రబాబు పర్యటన**

**-గిరిజనుల ఉద్యోగ రిజర్వేషన్లపై జీవో 3ను పునరుద్ధరిస్తామని కీలక ప్రకటన-ఏజెన్సీలో రోడ్లు, తాగునీటి కోసం వేల కోట్ల నిధులు మంజూరు**

**-గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుకు నిర్ణయం -గత ప్రభుత్వ వైఫల్యం వల్లే జీవో 3 రద్దయిందని విమర్శ**

**-అరకు కాఫీ, పసుపు వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ కల్పిస్తామని వెల్లడి**

గిరిజనుల అభివృద్ధి రాష్ట్ర సమగ్ర వికాసానికి కీలకమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని లగిశపల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి భారీ ప్యాకేజీ ప్రకటించారు. ఏజెన్సీ సమగ్రాభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పాడేరులో జరిగిన సభలో ప్రసంగించిన ఆయన, గిరిజనుల చిరకాల ఆకాంక్ష అయిన ఉపాధ్యాయ ఉద్యోగాల్లో 100 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 3ను పునరుద్ధరించే బాధ్యత తనదేనని ఉద్ఘాటించారు.ఏజెన్సీ ప్రాంతాలను దేవుడు సృష్టించిన అద్భుతంగా అభివర్ణించిన చంద్రబాబు, ఇక్కడి స్వచ్ఛమైన కొండలు, సహజసిద్ధమైన ప్రజల మనస్తత్వం తనను ఆకర్షించాయని తెలిపారు. "మళ్లీ జన్మ ఉంటే ఈ ఏజెన్సీలోనే పుట్టాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. గిరిజనుల సహజ నైపుణ్యం, సామర్థ్యాలను ప్రశంసిస్తూ, వారి అభివృద్ధి ద్వారానే రాష్ట్రం సంపూర్ణ వికాసం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా ఎన్టీఆర్‌ను గుర్తు చేస్తూ, ఆ దిశగా తమ ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని చంద్రబాబు తెలిపారు.

ఏజెన్సీలోని 1,483 గిరిజన గూడేలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు రూ. 2,850 కోట్లు మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ పరిశుభ్రమైన తాగునీరు అందిస్తామని, దీని కోసం రూ. 220 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచేందుకు రూ. 482 కోట్ల వ్యయంతో ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు పాడేరు, రంపచోడవరం, శ్రీశైలం ఐటీడీఏల పరిధిలోనూ ఆసుపత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.జీవో నంబర్ 3 రద్దు కావడానికి గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. తమ హయాంలో గిరిజన యువతకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ఆధారంగా జీవో తెచ్చామని, కానీ గత ప్రభుత్వం కోర్టులో సరిగ్గా వాదనలు వినిపించలేకపోయిందని విమర్శించారు. న్యాయపరమైన అంశాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా ఈ జీవోను పునరుద్ధరించి గిరిజనులకు న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఏజెన్సీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా బ్రాండింగ్ కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు. కాఫీ, మిరియాలు, పసుపు వంటి ఆర్గానిక్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి ధర లభించేలా చూస్తామన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల ఆదాయం వచ్చేలా ప్రత్యేక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. టూరిజం హబ్స్‌గా ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, యువతకు ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటివి ఇప్పటికే అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం తనకు రెండు కళ్ల వంటివని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు

## నేడు బెంగళూరులో 3 వందే భారత్ రైళ్లు ప్రారంభించనున్న ప్రధాని మోదీ

**-బెంగళూరు నుంచి మూడు కొత్త వందే భారత్ రైళ్ల ప్రారంభం**

**-నమ్మ మెట్రో రెండో దశలో 'ఎల్లో లైన్'ను జాతికి అంకితం**

**-సుమారు రూ. 15,610 కోట్లతో మెట్రో మూడో దశకు శంకుస్థాపన**

**-ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బెంగళూరు-బెళగావి మధ్య రైలు సేవలు**

**-కొత్త ప్రాజెక్టులతో బెంగళూరులో భారీగా పెరగనున్న కనెక్టివిటీ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు కర్ణాటక రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన బెంగళూరు నగర వాసులకు ఒకే రోజు రెండు కీలకమైన కానుకలు అందించనున్నారు. నగరంలో అత్యంత కీలకమైన మెట్రో ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు, మూడు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు.



వివరాల్లోకి వెళితే, ఆదివారం ఉదయం 11 గంటలకు బెంగళూరులోని కేఎస్ఆర్ రైల్వే స్టేషన్‌లో ప్రధాని మోదీ 3 వందే భారత్ రైళ్లను ప్రారంభిస్తారు. వీటిలో బెంగళూరు–బెళగావి, అమృత్‌సర్–శ్రీ మాతా వైష్ణో దేవి కాట్రా, నాగ్‌పూర్ (అజ్నీ)–పుణె మార్గాల్లో నడిచే రైళ్లు ఉన్నాయి. దాంతో, కర్ణాటక రాష్ట్రం నుంచి నడిచే వందే భారత్ రైళ్ల సంఖ్య 11కి పెరిగింది. అంతేకాదు... బెంగళూరు–బెళగావి మధ్య ప్రీమియం రైలు సేవలకు సంబంధించి ప్రజల చిరకాల డిమాండ్ నెరవేరనుంది. ఈ కొత్త రైలుతో ఇరు నగరాల మధ్య ప్రయాణ సమయం దాదాపు గంట వరకు తగ్గనుంది. ఈ రైలు ఉదయం 5:20 గంటలకు బెళగావిలో బయలుదేరి మధ్యాహ్నం 1:50 గంటలకు కేఎస్ఆర్ బెంగళూరుకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2:20 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి రాత్రి 10:40 గంటలకు బెళగావికి చేరుకుంటుంది. ఏసీ చైర్ కార్ టికెట్ ధర రూ. 1,575 కాగా, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ధర రూ. 2,905గా ఉంది.రైళ్ల ప్రారంభోత్సవం అనంతరం, మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని మోదీ పట్టణ కనెక్టివిటీ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తారు. బెంగళూరు మెట్రో రెండో దశలో భాగంగా నిర్మించిన 'ఎల్లో లైన్'ను ఆయన జాతికి అంకితం చేస్తారు. సుమారు రూ. 7,160 కోట్ల వ్యయంతో, 19 కిలోమీటర్ల పొడవున 16 స్టేషన్లతో ఈ మార్గాన్ని నిర్మించారు. ఆర్‌వీ రోడ్ నుంచి ఎలక్ట్రానిక్ సిటీ మీదుగా బొమ్మసంద్ర వరకు ఈ లైన్ అందుబాటులోకి వస్తుంది. ఈ లైన్ ప్రారంభంతో బెంగళూరులో మొత్తం మెట్రో నెట్‌వర్క్ 96 కిలోమీటర్లకు పైగా విస్తరించనుంది.అంతేకాకుండా, సుమారు రూ. 15,610 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బెంగళూరు మెట్రో ఫేజ్–3 ప్రాజెక్టుకు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 44 కిలోమీటర్ల పొడవున 31 ఎలివేటెడ్ స్టేషన్లను నిర్మించనున్నారు. ఈ కార్యక్రమాల అనంతరం ప్రధాని బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ కొత్త ప్రాజెక్టులతో ప్రాంతీయ అనుసంధానం మెరుగుపడటంతో పాటు, ప్రయాణికులకు వేగవంతమైన, ప్రపంచ స్థాయి ప్రయాణ అనుభూతి లభిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు

## ఈసీ సంచలనం.. 334 రాజకీయ పార్టీలపై వేటు




దేశంలోని రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన దిశగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరేళ్లుగా కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని, క్రియారహితంగా ఉన్న 334 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించింది. కేవలం కాగితాలకే పరిమితమైన ఈ పార్టీలపై వేటు వేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచాలని ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, రిజిస్టర్ అయిన పార్టీలు క్రమం తప్పకుండా ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, 2019 నుంచి ఇప్పటివరకు ఈ 334 పార్టీలు ఏ ఎన్నికలోనూ తమ అభ్యర్థులను నిలబెట్టలేదు. అంతేకాకుండా, ఈ పార్టీలు రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన చిరునామాలలో వాటి కార్యాలయాలు భౌతికంగా లేవని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని ఈసీ స్పష్టం చేసింది. ఈ రెండు కీలక నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకే వాటి గుర్తింపును రద్దు చేసినట్లు వివరించింది.ఈ ప్రక్షాళన చర్యకు ముందు దేశంలో మొత్తం 2,854 రిజిస్టర్డ్ గుర్తింపు లేని పార్టీలు ఉండేవి. తాజా నిర్ణయంతో 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2,520కి తగ్గింది. ఈ చర్య దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నమోదైన పార్టీలకు వర్తిస్తుంది.అయితే, ఈ నిర్ణయం కేవలం గుర్తింపు లేని, క్రియారహితంగా ఉన్న పార్టీలకు మాత్రమే వర్తిస్తుందని ఈసీ తెలిపింది. ప్రస్తుతం దేశంలో చురుకుగా ఉన్న 6 జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర స్థాయి పార్టీల కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. ఎన్నికల వ్యవస్థలో జవాబుదారీతనం పెంచేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు కొనసాగుతాయని ఎన్నికల సంఘం వర్గాలు సూచించాయి.


## రాఖీ పండుగ అంటే కేవలం ఒక దారం కాదు -: పవన్ కల్యాణ్

**-రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్**

**-రాఖీ అంటే అనుబంధాల భావోద్వేగాలకు సంకేతమన్న డిప్యూటీ సీఎం**

**-ఆడపడుచులకు ఎప్పుడూ అండగా ఉంటానని హామీ**

రాఖీ పండుగ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకు మధ్య అనుబంధాన్ని చూపే వేడుక రాఖీ పౌర్ణమి అని ఆయన చెప్పారు. రాఖీ అంటే కేవలం ఒక దారం కాదని... అది మన మధ్య అనుబంధాలకు భావోద్వేగాల సంకేతమని పేర్కొన్నారు.



మహిళలకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యతను ఇస్తోందని పవన్ తెలిపారు. తల్లికి వందనం, దీపం–2 పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. ప్రజాజీవితంలో తాను వేసే అడుగుల్లో ఆడపడుచులకు ఎప్పుడూ అండగా నిలుస్తానని చెప్పుకొచ్చారు. తాను ఎప్పుడూ మహిళల అభివృద్ధి కోసం ఆలోచిస్తుంటానని చెప్పారు

## రష్యా, ఉక్రెయిన్ మధ్య భూభాగాల మార్పిడి ఉంటుంది: ట్రంప్

**-రష్యా-పుతిన్ మధ్య యుద్ధం ఆపేందుకు ట్రంప్ ప్రయత్నాలు**

**-పుతిన్ తో భేటీకి సిద్ధమవుతున్న ట్రంప్**

**-రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదురుతుందనే ఆశాభావంలో ట్రంప్**

మూడున్నరేళ్లు గడిచినా రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడలేదు. ఈ యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ తో భేటీ అయ్యేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ట్రంప్ ఒక ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందంలో భూభాగాల మార్పిడి కూడా ఉంటుందని చెప్పారు. తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా ట్రంప్ స్పందిస్తూ... రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కుదురుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పందంలో భాగంగా కొన్ని భూభాగాలు వెనక్కి తీసుకోవడం, కొన్ని భూభాగాలు మార్చుకోవడం జరుగుతుందని చెప్పారు. అయితే, ఏయే భూభాగాలు అనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు.వాస్తవానికి ఈనెల 15న



అలస్కా వేదికగా పుతిన్ తో భేటీ కానున్నట్టు ట్రంప్ తొలుత ప్రకటించారు. అయితే, దీనిపై రష్యా నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో, తొలుత పుతిన్ తో ద్వైపాక్షిక భేటీ జరిపి కాల్పుల విరమణ ఒప్పందానికి ఒప్పించాలని ట్రంప్ భావిస్తున్నట్టు సమాచారం

# మున్సిపల్ కార్మికుల టూల్ డౌన్ !

## సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు -ఎఐటియుసి

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరోబీ మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెకు దిగాల్సి ఉంటుందని ఎఐటియుసి నాయకులు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ దశలవారీ ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా శనివారం టూల్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయమే మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న కార్మికులు తమ పనిముట్లను ముందుపెట్టుకుని బైఠాయించారు.
కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని, కొత్త పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, బాకీ పడిన ఆరు విడతల డి. ఎ. , ఎరండ్ లీవులు చెల్లించాలని, మరణించిన, ఉద్యోగ విరమణ చేసిన కార్మికుల పోస్టులను కుటుంబ సభ్యులకు ఇవ్వాలని, సిబ్బంది సంఖ్యను పెంచాలనీ, వాహనాల కండిషన్ మెరుగుపరచాలని , కార్మికులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి సోమసుందర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఉద్యోగ, కార్మిక వర్గాల సమస్యలను ఇంతవరకూ అజెండాలోకి తీసుకోకపోవడం విచారకరమని అన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు దశలవారీ ఆందోళనా కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని స్పష్టం చేశారు.
ఎఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, కాంట్రాక్టు కార్మికులను ఉద్యోగులుగా గుర్తించడానికి నిరాకరిస్తున్న ప్రభుత్వం వారికి కనీస వేతనం ఇవ్వడం లేదని, మరో పక్క ఉద్యోగులనే పేరుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం ఇలాంటి వివక్ష చూపించడం సరికాదన్నారు.
ఎఐటియుసి ఏరియా కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, అందువల్లనే పోరాటాలకు దిగాల్సి వస్తున్నదని అన్నారు.
మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్త సమ్మెకు నోటీసు ఇచ్చామని, ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో సమ్మె కు దిగాల్సి వస్తుందని అన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొడమంచిలి చంద్రరావు , మార్లపూడి







కాటమరాజు , మాట్లాడారు. కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అల్లం కుమారస్వామి , ధనాలరవి, రౌతు రాజేష్, బి. రామాంజనేయులు, బి.శివశంకర్, మండేల్లి రామకృష్ణ, కే. శ్రీనివాస్, అల్లం కుమారస్వామి, కళింగపట్నం శ్రీనివాస్, పెద్దిరాజు , లక్కవరపు శ్రీను, చాపల సావిత్రి , మండేల్లి జయసుధ, శారమ్మ, ధనాలలక్ష్మీ,



# అంతర్జాతీయ పుస్తక ప్రేమికుల దినోత్సవం కార్యక్రమం

అక్షర విజేత చిలకలూరిపేట
పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో శనివారం జనవిజ్ఞానవేదిక మరియు లాలూ దాదా సాహెబ్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ పుస్తక ప్రేమికుల దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీ విమర్శకులు డా.పీవీ సుబ్బారావు మాట్లాడుతూ పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. వారిచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలనే ప్రతిజ్ఞ చేయించారు. జె వి వి రాష్ట్ర కార్యదర్శి డా. దార్ల బుజ్జిబాబు మాట్లాడుతూ గొప్ప వ్యక్తులను ప్రస్తావించి, వారికి గల పఠనాభిరుచిని తెలియజేసారు. ప్రపంచ గతిని మార్చింది పుస్తకాలే అని ఉదాహరణలతో తెలియజేశారు. సభకు రచయిత, వైయంసియే జిల్లా అధ్యక్షులు చుక్క విన్సెంట్ పాల్ అధ్యక్షత వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఉచితంగా జె .వి.వి. ప్రచురించిన కథల పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో షేక్ లాలూ దాదా సాహెబ్ సేవా సమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా, ఆర్యవైశ్య కళ్యాణ మంటపం కార్యదర్శి చేవూరి కృష్ణమూర్తి, మస్తాన్, రాంబాబు తదితరులున్నారు.

# నేడు పాయకరావుపేట శ్రీ ప్రకాష్ లో ఖోఖో పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం

### -హెూం మంత్రి అనిత చేతుల మీదుగా బహుమతుల ప్రధానం



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
ఇక్కడి శ్రీప్రకాష్ విద్యా సంస్థలో జరిగిన ఖోఖో పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర హెూం వ్యవహారాలు,విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత హాజరవుతారని మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్,అధ్యక్షులు యాళ్ళ వరహాలబాబు శనివారం సంయుక్తంగా విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమంలో ఖో ఖో పోటీలలో విజేతలకు హెూం మంత్రి అనిత బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కూటమి నాయకులు సహా పార్టీ శ్రేణులు విధిగా పాల్గొనాలని మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్,అధ్యక్షులు యాళ్ళ వరహాలబాబు లు విజ్ఞప్తి చేశారు

# నేరాల అదుపుకు పోలీసు శాఖ పటిష్ట చర్యలు

### మహిళలు చిన్నారులపై దాడులు అసభ్య ప్రవర్తనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు

### మాదక ద్రవ్యాల వినియోగం చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

### మంగళగిరి గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్











అక్షర విజేత మంగళగిరి:
గ్రామీణ ప్రాంతాల్లో నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ విస్తృతమైన చర్యలు చేపడుతుందని మంగళగిరి గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ సూచనలతో శనివారం మంగళగిరి మండలం నిడమరు గ్రామంలోని టిడ్కో గృహ సముదాయాల వద్ద మంగళగిరి గ్రామీణ పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో నేరాలను అదుపు చేయడం శాంతిభద్రతలను కాపాడడం ప్రజలకు భరోసా కల్పించడానికి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు గ్రామీణ సిఐవై శ్రీనివాసరావు,ఎస్సై వెంకట్ తెలిపారు. పల్లనిద్ర కార్యక్రమంలో గుర్తించిన సమస్యలు రోడ్లపై వాహనాలు నిలిపి ట్రాఫిక్ సమస్య సృష్టిస్తున్నారని, రాత్రివేళ మద్యం సేవించి గొడవలు చేస్తున్నారని, గుర్తింపు లేని వ్యక్తులకు ఇల్లు అద్దెలకు ఇస్తున్నారని గుర్తించడం జరిగిందని వారు అన్నారు. వీటిపై ఏ విధంగా చర్యలు చేపట్టాలని టిడ్కో గృహ సముదాయంలోని వారికి తెలియజేయడం జరిగిందని వార్తలు. ప్రతిరోజు రాత్రివేళ బీట్ పోలీసు వారు నిఘా ఉంచే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజానీకానికి వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు తగిన చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. గ్రామాలలో చిన్న గొడవలు పెద్ద నేరాలుగా మారకుండా నిరోధించడం సమస్యత్మక గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని వారు అన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కల్పించడం ద్వారా వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పల్లెనిద్ర కార్యక్రమం వేదికగా నిలుస్తుందనివారు అన్నారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మహిళల భద్రత రహదారి భద్రత చట్టాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా ఉంచడం, అసాంఘిక శక్తులను కట్టడి చేయడానికి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని అనుమానస్పదంగా ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు వ్యాపారులకు సూచించారు. మహిళలు చిన్నారులపై దాడులు అసభ్య ప్రవర్తనకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు శక్తి యాప్ ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నట్లు తెలియజేశారు. టిడ్కో గృహ సముదాయాల వద్ద డ్రోన్ కెమెరాతో ప్రత్యేక పరిశీలన చేపట్టారు.ఈ పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో శాంతిభద్రతలను కాపాడటం తో పాటు ప్రజలతో సత్సంబంధాలను బలోపేతం చేస్తుందని గ్రామీణ సిఐవై శ్రీనివాసరావు, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు పేట టిడిపి పట్టణశాఖ అధ్యక్షులు వరహాల బాబు జన్మదిన వేడుకలు

### -మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేట పట్టణ టిడిపి రథసారథి,తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిపార్టీనే పరమావధిగా భావించే సుశిక్షిత సైనికుడు,క్రమశిక్షణకుమారుపేరు, టిడిపి పట్టణ కీర్తి పతాకం యాళ్ల వరహాల బాబు జన్మదినోత్సవ వేడుకలు
ఇక్కడి రాజుగారి బీడులో గల టిడిపి కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 లకు ఘనంగా నిర్వహిస్తారని మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు ఒక ప్రకటనలో తెలియజేశారు.పార్టీ నియమావళిని నిబద్ధతతో ఆచరించే శాంతి స్వభావి,దేనికైనా తాను చిందించే చిరునవ్వే సమాధానంగా భావించేచిరుమందహాసి,తనను నమ్ముకున్న వారందరికీ వరాలు కురిపించే పట్టణ టిడిపి నేత వరహాల బాబు పుట్టినరోజు వేడుకలకు బంధు,అభిమానగణం సహా పార్టీ శ్రేణులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు.పార్టీ అది నాయకత్వం ఆదేశాలను అంకిత భావంతో ఆచరించేఅభిమాన నేత వరహాలు బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి అధిక సంఖ్యలో అభిమానులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా టిడిపి సీనియర్ నేత వరహాల బాబు పుట్టినరోజుకేక్ కటింగ్ కార్యక్రమం చేపడుతారన్నారు. సౌమ్యులు,శాంతి ప్రదాత, అందరివాడు అభిమాన నేత వరహాలు బాబు జన్మదినోత్సవ వేడుకలు బంధుగణం,హితులు,సన్నిహితులు స్నేహితులు, శ్రేయోభిలాషులు సహా అశేష అభిమానుల నడుమ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అనంతరం ఇక్కడ గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి) లో రోగులకు పాలు,పండ్లు రొట్టెలు పంపిణీ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజా ప్రతినిధులు, అభిమానులు,అనుబధ విభాగాల సభ్యులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పట్టణ శాఖ అధ్యక్షులు వరహాలు బాబు పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేయాలని మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు కోరారు.

# చిలకలూరిపేట పట్టణంలోని 10,25,26,31,32 వ వార్డులో రాఖీ పౌర్ణమి పండుగను నిర్వహించిన జన సైనికులు,

అక్షర విజేత చిలకలూరిపేట
రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని పలు వార్డులలో భర్తలను కోల్పోయిన అక్క చెల్లెమ్మలతో , అన్న తమ్ముళ్ల తోటి కలసి రాఖి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న చిలకలూరిపేట పార్టీ సమ సమన్వయ కర్త తోట రాజా రమేష్, యువ నాయకులు మండల లేని చరణ్ తేజ.ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పట్టణంలో అక్కా చెల్లెమ్మతోటి రాఖీ పండుగను నిర్వహించుకోవటం చాలా సంతోషమని అన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో 1000 మంది భర్తలను కోల్పోయిన అక్క చెల్లెమ్మలకు చీరలను కానుకగా ఇచ్చి రాఖీ పండుగను నిర్వహించి, వారి కష్ట సుఖాలలో తోడుగా ఉండే కార్యక్రమం నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ చిలకలూరిపేట పట్టణంలో పలు వార్డులు వందమందికి పై అక్కా చెల్లెళ్లకు చీరలను కానుకగా ఇచ్చి వారితో కలిసి రాఖి పండుగ నిర్వహించుకున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఆడబిడ్డలు, అక్క చెల్లెమ్మల దీవెనలతోటి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఆడబిడ్డలకు ఆసరాగా దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే వారి చదువుకు 15000 చొప్పున తల్లుల ఎకౌంట్లోకి డబ్బులను జమ చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 15న ఆడబిడ్డలు, అక్క చెల్లెమ్మలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం, నారా చంద్రబాబునాయుడు , పవన్ కళ్యాణ్ ఆడబిడ్డలకు రక్షణగా ఉంటూ వారి బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హాసన్, మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా, కూరపాటి శివశంకర్, వెంకటస్వామి, జానీ పాషా, అచ్చు కోల వెంకటప్పయ్య, మండల లేని నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# సైనిక్ స్కూల్లో సందర్శించిన ఎంపీ పాక



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం అలంపురంలోని టీబీ ఆర్ విద్యా సంస్థలైన సైనిక స్కూల్, జూనియర్ కాలేజ్, డిఫెన్స్ అకాడమీలను రా భారతీయ జనతా పార్టీ నాయకులు రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ శనివారం సందర్శించారు. ఆయనకు టి బీ ఆర్ సంస్థల అధినేత టీ బోగేశ్వరరావు, కరస్పాండెంట్ పద్మావతి, సీఈవో రవికిరణ్ ఘన స్వాగతం పలికారు. అమర్ జవాన్ విగ్రహానికి, వాల్ ఆఫ్ వాలర్ కు ఎంపీ సత్యనారాయణ నివాళులర్పించారు. రాఖీ పండుగ సందర్భంగా టి.బి.ఆర్ ఉపాధ్యాయులు సిబ్బందితో కలిసి రాఖీ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

# పులివెందులలోని రౌడీ.. రాక్షస రాజ్యాన్ని ప్రజలు తరిమికొట్టబోతున్నారు : ప్రత్తిపాటి.

- పులివెందులలో ఎప్పుడైనా ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికలు జరిగాయా? - అలా జరిగితే గెలవమని తెలిసే వైసీపీనేతలు అరాచకాన్ని నమ్ముకున్నారు.
- ప్రజాసంక్షేమం..రాష్ట్రాభివృద్ధిలో చంద్రబాబు దేశానికే రోల్ మోడల్ గా నిలిచారు- ముఖ్యమంత్రి పనితీరు.. నాయకత్వంపై ప్రజానమ్మకమే కూటమిఅభ్యర్థుల్ని గెలిపిస్తుంది.
- ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు






అక్షర విజేత చిలకలూరిపేట

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం.. పనితీరుపై ప్రజలకున్న నమ్మకమే కూటమిపార్టీలకు విజయాన్ని సాధించి పెడుతుందని, ఏ ఎన్నికైనా ప్రజలు తమకోసం పనిచేసే నాయకత్వాన్నే గెలిపిస్తారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నిక సందర్భంగా శనివారం ఆయన కూటమిపార్టీల అభ్యర్థి అద్దలూరి ముద్దుకృష్ణారెడ్డి తరుపున, మంత్రి ఎన్.ఎం.డీ ఫరూక్, శాప్ ఛైర్మన్ రవినాయుడుతో కలిసి రెండోరోజు స్థానికంగా విస్తృత ప్రచారం నిర్వహించారు.

**ప్రజలు కూటమిప్రభుత్వ పక్షాన నిలిస్తేనే, రాష్ట్రంలో దోపిడీదారులకు స్థానం ఉండదు**

గ్రామాల్లో ప్రచారం చేపట్టిన నేతలు.. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచి చంద్రబాబు నాయకత్వంలో ఏడాదిలో జరిగిన మంచిని..చేస్తున్న అభివృద్ధిని వివరించారు. తమ సంక్షేమం..సంతోషంకోసం పనిచేసే కూటమిప్రభుత్వం పక్షానే ప్రజలు నిలవాలని.. అప్పుడే రాష్ట్రంలో దుర్మార్గులు, దోపిడీదారులకు స్థానం లేకుండాపోతుందని తెలియచేశారు. ప్రచారంలో భాగంగా మాజీమంత్రి ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

**రెండు ఉపఎన్నికల్లో విజయం కూటమి అభ్యర్థులదే.**

జగన్మోహన్ రెడ్డి దుర్మార్గ పాలనతో విసిగిపోయిన ప్రజలు, రౌడీరాజ్యాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేరన్న ప్రత్తిపాటి.. పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే వైసీపీ గెలవదన్నారు. పులివెందులలో సాగుతున్న రౌడీ.. రాక్షస రాజ్యాన్ని తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు. గతంలో అక్కడ జరిగిన ఎన్నికలన్నీ ప్రజల ఆకాంక్షలు..అభిప్రాయాలకు విరుద్ధంగానే జరిగాయని ప్రత్తిపాటి చెప్పారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో కూటమిపార్టీల అభ్యర్థులు ఘనవిజయం సాధించబోతున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

**ప్రజాసంక్షేమం... పరిమితుల్లేని అభివృద్ధిలో చంద్రబాబు దేశానికే రోల్ మోడల్**

ప్రజలు మెచ్చేలా.. వారికి నచ్చేలా సంక్షేమపథకాలు అమలుచేయడంలో గానీ.. పరిమితులు లేని అభివృద్ధిలో గానీ చంద్రబాబు దేశానికే రోల్ మోడల్ గా నిలిచారని ప్రత్తిపాటి చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రం... కేంద్రపాలిత ప్రాంతంలో లేని సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి ఏపీలో అమలుచేస్తున్నారన్నారు. రూ.4వేల నుంచి రూ.15వేల వరకు సామాజిక పింఛన్లు అందించడం గానీ.. రూ.13వేల తల్లికి వందనం సాయంగానీ, అన్నదాతా సుఖీభవ కింద రూ.20వేలు అందివ్వడంగానీ.. ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. నిరుద్యోగ యువతకు త్వరలోనే నిరుద్యోగ భృతి కూడా అందివ్వనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రం అమలుచేయని రీతిలో పకడ్బందీగా కూటమిప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేయనుందన్నారు.

**నాడు ఎన్టీఆర్ కూడు..గుడ్డ..నీడ.. నేడు చంద్రబాబు సూపర్-6 పథకాలు దేశానికే మార్గదర్శకాలు**

టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ గతంలో పేదవర్గాలకు కూడు..గుడ్డ...నీడ అందించాలన్న సదుద్దేశంతో మంచి పథకాలు ప్రవేశపెట్టి, దేశానికే సరికొత్త సంక్షేమ పంథాను చూపారని ప్రత్తిపాటి కొనియాడారు. నేడు చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్-6 పథకాలు మొత్తం భారతావనికే మార్గదర్శకంగా నిలిచాయని, అన్నివర్గాల ప్రజలు మెచ్చేలా..వారికి మంచిజరిగేలా చంద్రబాబు పథకాలు అమలుచేస్తున్నారన్నారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా కూటమిప్రభుత్వం సకల జనుల సంక్షేమం అమలుచేస్తోందన్నారు. భవిష్యత్ లో ఏ రాష్ట్రంలో ఏ రాజకీయపార్టీ అధికారంలోకి రావాలన్నా చంద్రబాబు పథకాల అమలుకే మొగ్గుచూపే పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పాల్తేరు ఎంపీటీసీకి వైసీపీ నేతల పరామర్శ

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :

చేతికి శస్త్రచికిత్స దరిమిల అనారోగ్యంతో ఇంటి వద్ద చికిత్స పొందుతున్న మండలంలోని పాల్తేరు ఎంపీటీసీ ఇసరపు సత్యనారాయణను నియోజకవర్గ వైసిపి నాయకులు పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కర్త కంబాల జోగులు,వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామరావు లు ఆ పార్టీ శ్రేణులతో కలిసి గురువారం పాల్తేరులో గల ఎంపిటిసి సత్యనారాయణ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు గెడ్డ మూరి శ్రీనివాసరావు,ఆపార్టీ సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబురావు, దేవవరపు వెంకటేశ్వరావు సర్పంచ్ లు పన్నీరు పాపారావు, కోడ కోటేశ్వరరావు, చేపల నాగమణి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.



# కడపఒంటిమిట్ట భవిష్యత్తు సైకిల్ గెలుపుతోనే సాధ్యం.

**-ముద్దు కృష్ణారెడ్డి గెలుపు- ఒంటిమిట్ట అభివృద్ధికి పునాది -పూతలపట్టుఎమ్మెల్యేకలికిరి మురళీమోహన్**




పూతలపట్టు ఆగస్టు 9 )

కడప జిల్లా ఒంటిమిట్ట గెలుపు సైకిల్ తోనే సాధ్యమని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. కడప జిల్లా ఒంటిమిట్ట జడ్పిటిసిఉపఎన్నికల్లోతెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముద్దు కృష్ణారెడ్డి విజయానికి పూతలపట్టు ఎమ్మెల్యేకలికిరిమురళీమోహన్ శనివారం కొత్త మాధవరం గ్రామంలో జోరుగా ప్రచారం చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకమవుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఒంటిమిట్ట ఉపఎన్నికలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీకరపత్రాలను పంచిపెట్టిగతంలోఒంటిమిట్టను అభివృద్ధి పథంలో నడిపించ గలిగే సత్తా ఉన్న నాయకుడు కేవలం ముద్దు కృష్ణారెడ్డి మాత్రమే అని తెలిపారు.రాబోయే ఉప ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ బలపరిచిన కూటమి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డిని గెలిపించి, తెలుగుదేశం పార్టీకి అఖండ విజయాన్ని తీసుకురావాలని ఓటరు మహాశయులను కోరాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూఒంటిమిట్ట మండలంలో జరుగనున్న జడ్పీటీసీ ఎన్నికల సరళిని స్వయంగా పర్యవేక్షించేందుకు, తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డిని బలపరచటానికి ఇక్కడికి వచ్చిన తనకు ఇక్కడ ప్రజలను చూస్తుంటే ముద్దు కృష్ణారెడ్డి కచ్చితంగా గెలుస్తారని బలమైన నమ్మకం కలుగుతోందని తెలిపారు. ఒంటిమిట్ట మండలంలో దళితులు, బీసీలు అధికంగా ఉన్నారని, ఈ వర్గాల కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రస్థాయి నాయకత్వంతో పాటుగా స్థానిక నాయకత్వం ఎంతో అవసరమని, గత వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీలకు ఇచ్చిన 27 పథకాలను రద్దు చేసినట్లు గుర్తుచేశారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన దౌర్జన్యాల నుండి ప్రజలు ఇప్పుడిప్పుడేబయటపడుతుంటే మళ్లీ ప్రజలను భయపెట్టి గెలవాలని ప్రయత్నిస్తోందన్నారు. కూటమి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి గెలిస్తే, స్థానిక సంస్థల్లో మంచి అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. వైసీపీ అభ్యర్థి గతంలో గెలిచి ఏ అభివృద్ధి చేశాడో, ఎంత నిధులు తెచ్చాడో, ఏ కుటుంబానికి ఏ సహాయం చేశాడోప్రజలందరూ ఆలోచించాలని చెప్పారు. ఇప్పుడు పెత్తందారీ రాజకీయాలకు స్వస్తి పలకాలి. ప్రజాస్వామ్యానికి నాంది పలకాలి.అందుకే నా విజ్ఞప్తి %-% ప్రజాస్వామ్యం కోసం, దళిత%-%బీసీ అభివృద్ధి కోసం, ఒంటిమిట్ట భవిష్యత్తు కోసం%ొ% కూటమి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డిని సైకిల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లు వేసి అక్కడ విజయంతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ఫోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ గిరిధర్ బాబు, ఒంటిమిట్ట మండల టిడిపినాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



# శౌంఠినేని చెంచయ్యనివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసన మండల సభ్యులు మర్రి రాజశేఖర్ ..

అక్షర విజేత లింగారావుపాలెం

యడ్లపాడు మండలం లింగారావుపాలెం గ్రామ వాస్తవ్యులు ఉత్తమ రైతు శౌంఠినేని చెంచయ్య స్వర్గస్తులైనారు. ఆ విషయం తెలుసుకొని ఈరోజు వారి స్వగృహం వద్ద ఉన్న పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసన మండల సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ కార్యక్రమంలో వారి వెంట లిఆలోకం లక్ష్మీనారాయణ , ఆలోకం శ్రీను మండెపూడి శ్రీనివాస్ రావు ,శౌంఠినేని శివప్రసాద్ , శౌంఠినేని శ్రీనివాసరావు , శౌంఠినేని ప్రసాద్ రావు , కొల్లా పేరయ్య కనపర్తి పెద్ద సుబ్బారావు , నంబూరి బ్రహ్మ వరప్రసాద్ , కోయ రామోజీ తదితరులున్నారు

# చెన్నుపాటి సురేష్ బాబునివాళులర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్




అక్షర విజేత తుర్లపాడు

యడ్లపాడు మండలం తుర్లపాడు గ్రామ వాస్తవ్యులు చెన్నుపాటి సురేష్ బాబు గత నెల 30 న స్వర్గస్తులైనారు. ఈరోజు వారి పెద్దకర్మ చిలకలూరిపేట పట్టణంలోని పండరీపురం లోని వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ కార్యక్రమమునకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి చిన్న వయసులోనే బిడ్డను కోల్పోవడం చాలా బాధాకరమని కానీ ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

# ఘట్టమనేని మహేష్ బాబు 50వ పుట్టినరోజు వేడుకలు - పేదలకు అన్నదానం



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణంలోని సూపర్‌స్టార్ మహేష్ బాబు 50వ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు ఉదయం కళామందిర్ సెంటర్‌లో అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. కృష్ణ మహేష్ యువత, ఇ. శ్రీనివాసరెడ్డి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో వృద్ధులకు, యాచకులకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు.మహేష్ బాబు తన సినిమాలతోనే కాకుండా, సేవా కార్యక్రమాలతో కూడా ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. నెలలు నిండకుండా పుట్టిన తన కుమారుడు గౌతమ్ అనుభవిం చిన కష్టం మరెవరికీ రాకూడదని భావించి, ఇప్పటివరకు 4,700 మందికి పైగా పేద పిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించారు. దీనికోసం తన సంపాదనలో కొంత భాగాన్ని వినియోగిస్తున్నారు.అంతేకాకుండా, మహేష్ బాబు కృష్ణ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులను చదివిస్తుండగా, భార్య నమ్రత శిరోద్కర్ తల్లిపాలు సరిగా అందని చిన్నారుల కోసం మిల్క్ సెంటర్ ప్రారంభించారు. తండ్రికి తగ్గ తనయగా, కూతురు సితార కూడా ఒక యాడ్ కోసం వచ్చిన కోటి రూపాయల పారితోషికాన్ని మహేష్ బాబు చారిటీకి విరాళంగా ఇచ్చారు. ఘట్టమనేని కుటుంబం ప్రజాసేవలో ముందుంటూ సూపర్ స్టార్ కృష్ణ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.ఈ కార్యక్రమానికి పలువురు అభిమానులు, నాయకులు హాజరయ్యారు. పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షులు గర్రె బాబురావు, ఫ్యాన్స్ సీనియర్ అభిమాని మాదాసు వెంకట కోటయ్య, మెడికల్ షాప్ హనుమంతరావు, పట్టణ మాజీ అధ్యక్షులు స్టార్ సుభాని, మహమ్మద్ గౌస్, మౌలాలి, హుస్సేన్, అబ్దుల్, నాయబ్ మౌలాలి, నాయబ్ ఫర్జాన్, నాయబ్ ఫారూఖ్, హసన్, మోహన్, నాసర్, నజీర్, సైదా, నాసర్ వలి తదితరులు పాల్గొని మహేష్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# దామా మాల్యాద్రి కుమార్తె మంజూష నిశ్చితార్థ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే

కావలి,

కావలి పట్టణం 31వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు దామా మాల్యాద్రి కుమార్తె మంజూష నిశ్చితార్థ కార్యక్రమం కావలి వైకుంఠపురంలో వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేకావ్య కృష్ణారెడ్డి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాధుబాబు నాయుడు,బుర్రా శ్రీధర్ రెడ్డి,వెంకటేస్వర్లు నాయుడు,టీడీపీ నాయుకులు,బంధు మిత్రులు పాల్గొన్నారు.



